# 7

# "ఈ మనస్సును కలిగియుండుడి"

## (ఫిలిప్పీయులకు 2:5-11)

మన పాఠం క్రొత్త నిబంధనలోని గొప్ప సవాలును - మరియు ఒక గొప్ప సిద్ధాంత భాగాన్ని కలిగియుంది. క్రీస్తు కలిగియున్న మనస్సును కలిగియుండుట అనేది సవాలు: "క్రీస్తుయేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి" (ఫిలిప్పీయులకు 2:5). "మనస్సును కలిగియుండుడి" అనేది *phroneite* నుండి తర్జుమా చేయబడింది. దీని అర్థము "ఆలోచించుట" లేదా "అభిప్రాయమును ఏర్పరుచుకొనుట లేదా పట్టుకొనుట."[1] KJV "క్రీస్తుయేసునకు కలిగిన ఈ మనస్సును మీలోయుండనివ్వుడి" అని ఉంది. వెయ్‌మౌత్ ఈ భాగాన్ని ఈ విధంగా తర్జుమా చేసాడు, "క్రీస్తుయేసునకు కలిగిన ఈ స్వభావమును మీలో యుండనివ్వుడి."

పౌలు ఫిలిప్పీయులను ఏకమైయుండుడని బ్రతిమలాడుకొనెను (2:1, 2). ఏకమైయుండుటకు కీలకమైనదేదనగా, మీ గూర్చి కాక, ఇతరులను గూర్చి ఆలోచించుట అని ఆయన నొక్కి చెప్పాడు (3, 4 వచనాలు).

> స్వార్థమైన కన్ను, డాంబికమైన మనస్సు, సణుగులను వినుటకు ఆతృతపడే చెవి మరియు ఏమి మాట్లాడని నోరు, ఇతరుల కొరకు చిన్న గదిని కలిగియున్న హృదయం, కేవలం వ్యక్తిగతంగానే సహాయం చేసుకొనే చెయ్యి. క్రీస్తు శరీరానికి తగని వాటివిగా పౌలు చూసాడు.[2]

వాస్తవమైన నిస్వార్థత కలుగజేయునదేదో గ్రహించుటకు సహాయపడుటకు పౌలు స్పష్టమైన ఉదాహరణను ఎత్తి చూపాడు: ఆయనే - యేసు (5-8 వచనాలు). దానికి ప్రతిఫలంగా, పౌలు, "ప్రభువు యొక్క మనస్సును మీరు కలిగియుంటే *మీరును* ఏకమైయుందురు. *మీరును* సమాధానమును మరియు సామరస్యమును అనుభవించెదరు" అని చెప్పాడు. ఫిలిప్పీయులకు ఇవ్వబడిన సవాళ్ళు మనకు కూడ సవాళ్ళు. మనకు క్రీస్తు కలిగియున్న మనస్సు యొక్క వైఖరి అవసరమైయుంది. మనకు క్రీస్తు యొక్క మనస్సు లేదు గనుక మనలో కొందరికి క్రీస్తు యొక్క అడుగుజాడలలో నడుచుట కష్టముగా ఉంది (1 పేతురు 2:21 చూడు).

5వ వచనము యొక్క గొప్ప సవాళ్ళు: అనేవి 6-11 వరకు గల తదుపరి వచనాలలోని గొప్ప సమాచారమును అనుసరించుచున్నది. ఈ వచనాలు క్రీస్తును గూర్చి ఎన్నడును చేయని గొప్ప ప్రతిపాదనలను కూర్చుతుంది. గెరాల్డ్ హ్యాత్రోన్ ఈ వాక్యభాగమును, ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రికలోని "చాలా ముఖ్యమైన భాగమని" పిలిచాడు, మరియు [కొత్త నిబంధనలో] సమానాంతర క్రిస్టోలాజికల్ ముత్యాలు లేవని తేల్చి చెప్పాడు.[3]

చాలామంది ఫిలిప్పీయులకు 2:6-11ను ఒక ప్రారంభ కీర్తనగా విశ్వసించిరి. ఇది "క్రీస్తు కీర్తన"గా పిలువబడింది. ఈ వాక్యభాగము సాధారణంగా రెండు భాగాలుగా విడదీయబడింది: క్రీస్తు కలిగిన అవమానం (6-8 వచనాలు) మరియు క్రీస్తును అధికముగా హెచ్చించుట

(9–11 వచనాలు). మొదటి భాగము క్రీస్తు మనస్సు కలిగియుండుటయంటే ఏమిటి అని వివరిస్తుంది; రెండవది అటువంటి మనస్సు కలిగియుండుట ఎందుకు ప్రాముఖ్యమైనదో తెలుపుతుంది.

హెచ్చరింపబడు: ఫిలిప్పీయుల పత్రికలో ఇది చాలా ముఖ్యమైన వాక్యభాగము మాత్రమే కాదుకానీ, చాలా వివాదస్పదమైనది కూడ. ఈ వాక్యభాగము యొక్క అర్థమును గూర్చి "వ్యాఖ్యాతల మధ్య వ్యాపిస్తున్న భిన్నాభిప్రాయాలు విద్యార్థులను నిరాశతో నింపుటకు చాలినవి, బుద్ధి సంబంధ పక్షవాతానికి చాలినవి."[4] "రూపం"గా తర్జుమా చేయబడిన పదము, "వదిలిపెట్టుకోకూడనిది" లేదా "రిక్తునిగా చేసుకొను" మరియు మొదలగునవి. *అర్థములను* గూర్చి వ్యాఖ్యానకర్తలు పోరాడిరి. పదాల యొక్క *అర్థముల* గూర్చి కొంత వివాదమున్నప్పటికిని ఈ వాక్యభాగము యొక్క *సమాచారము* గూర్చి కూడ కొంత వివాదం నెలకొనియుంది: అది యేసు మనలను ఎంతగానో ప్రేమించి, తను పరలోకము విడిచి భూమిపైకి వచ్చి మనందరి కొరకు చనిపోవడానికి ఇష్టపడెను! అనునది.

మనం ఈ వచనాల గుండా పోవుచుండగా, నేను అర్థమయ్యే విధంగా మరియు సాధ్యమైనంతగా వివాదస్పదంగా యుండకుండటానికి ప్రయత్నిస్తాను. అయినప్పటికి, నేను గ్రీకు మాటలపై ఎక్కువ సమయాన్ని గడుపుతా – మీరు కూడ కొంచెం తీవ్రంగా ఆలోచించాలి. మీ మనస్సును విస్తరింపచేయుటకు వ్యతిరేకిస్తే మీరు తదుపరి పాఠంలోనికి వెళ్ళవచ్చు – కానీ మీరు వెళ్ళరని నేను ఆశిస్తున్నాను. ఒకవేళ మీరు వెళ్ళితే, యేసును గూర్చిన కొన్ని ముఖ్యమైన బోధలు కోల్పోతారు.

## క్రీస్తు మనస్సు బయలుపరచబడింది (2:6–8)

### నిస్వార్థమైనది మరియు తనను తాను రిక్తునిగా చేసుకొన్నది

"క్రీస్తు కీర్తన" అనేది పరలోకంలో యేసు యొక్క పూర్వ నివాసం గూర్చిన వివరణతో ప్రారంభమగుచున్నది: "ఆయన దేవుని స్వరూపము కలిగినవాడై యుండి దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని" (6ఎ వచనం). అనగా, క్రీస్తు భూమి మీదకు రాకమునుపు దేవునితో కూడ పరలోకంలో ఉన్నాడు. ఆయన ముందుగా పరలోకంలో ఉండుటను తెలుపు లేఖనాలు యోహాను 1:1, 2; 17:5; 2 కొరింథీయులకు 8:9; కొలొస్సయులకు 1:15–17; హెబ్రీయులకు 1:2, 3ఎ. మన పాఠ్యభాగంలో "స్వరూపమునకు" రెండు గ్రీకు పదాలు ఉపయోగించబడ్డాయి: *morphe* (6, 7 వచనాలు) మరియు *schema* ("appearance") "ఆకారం"; (8 వచనం). గ్రీకులు పదాలను పరస్పరంగా మార్చుతూ వాడేవారు, కానీ మన పాఠంలో అవి స్థిరంగానేయున్నాయి. విషయభాగంలో, *morphe* అనేది ఒక వ్యక్తి యొక్క మార్పులేని అవశ్యమైన స్వభావంనకు సూచించుచుండగా, *schema* అనేది మార్పుచెందగలిగేటటువంటి *బాహ్య ఆకారమునకు* సూచించున్నది.[5] రిచార్డ్ గఫిన్ "దేవుని స్వరూపము" అనునది దేవునిని … దేవునిగా చేయు కొన్ని గుణాలను సూచించుచున్నది[6] అని వ్రాసాడు. NEB, Phillips, Goodspeed, and Moffatt వంటి తర్జుమాలు "దేవుని స్వభావము" లేదా "దైవస్వభావము" లేదా దానికి సరిసమానమైన దానిని కలిగియున్నాయి. NCV "క్రీస్తు అన్నీ విషయంలో దేవుని

పోలి యున్నాడు” అని చెప్పుచున్నది. ముందుకు పౌలు యేసు “దేవునితో సమానత్వాన్ని” కలిగియున్నాడని స్థిరపరిచెను (6బి వచనం). 6వ వచనము యొక్క పదకూర్పు అనునది యేసు నిజంగా మరియు ఖచ్చితంగా దేవుడని అపొస్తలుడు రూఢీపరచిన విధానమైయుంది!

“దేవుని స్వరూపంలో ఉండుట” అంటే ఏమిటో ఆలోచించండి, పరలోకంలో దేవునితో సమానముగా ఉండుట అని అర్థం. క్రీస్తుకు ఇవ్వబడిన ఆ గొప్ప మహిమను ఆయన పొందిన మరియు అనుభవించిన అద్భుతాలను ఊహించుటకు ప్రయత్నించండి. యోహాను 17లో యేసు తన తండ్రికి చేసిన ప్రార్థనలో, ఆయన “తండ్రీ, లోకము పుట్టక మునుపు నీయొద్ద నాకు ఏ మహిమయుండెనో ఆ మహిమతో నన్ను ఇప్పుడు నీయొద్ద మహిమపరచుము” (5 వచనం) అని జ్ఞాపకం చేసెను. తాను వేటిని విడిచిపెట్టాలో అర్థం చేసుకోలేనంత వరకు మనము ప్రభువు యొక్క నిస్వార్థ గుణాన్ని ఎన్నటికిని గ్రహించలేము.

క్రీస్తు “దేవుని స్వరూపంలో” ఉండుట భాగ్యమని ఎంచినప్పటికీ, ఆయన “వాటిని విడిచిపెట్టుకోలేని భాగ్యంగా ఎంచుకొనలేదు.” మూల భాషలో “విడిచిపెట్టకూడని భాగ్యం” అనేది గ్రీకు నామవాచకం *harpagmon*. ఇది క్రియాపదమైన *harpazo* నుండి వచ్చింది. దీని అర్థం “బలవంతముగా పట్టుకొను, బలవంతముగా తీసివేయుట[7]; లాగుకొనుట” *harpagmon* ఆతురతలో “పట్టుకొనియుంచుకొనుటకు” సూచింపబడింది.[8] నేను విశ్వసించుచున్న ఈ వాక్య భాగము యొక్క అర్థమేమనగా యేసు తన పరలోక మహిమ స్థానాన్ని “గట్టిగా పట్టుకొనలేదు.” J. B. Lightfoot ప్రకారం, “ఇది చాలా సర్వసాధారణమైనది వాస్తవమైనది. ఇది దాదాపు గ్రీకు తండ్రులు ఎవరైతే కావలసిన భాషా పరిజ్ఞానాన్ని కలిగియున్నారో వారి యొక్క సార్వత్రిక వివరణ.”[9]

ప్రసంగీకులు ఆకలిగల కుక్కకు ఎముకను వేయు ఉదాహరణను ఉపయోగించిరి. కుక్క తన సమస్త బలముతో ఆ ఎముకను పట్టుకొనును. ఒకవేళ ఆ ఎముకను దాని దగ్గరనుండి తీసుకోవాలని ప్రయత్నిస్తే, నీవు బలంగా లాగిన లేదా గుంజినా అది విడిచిపెట్టదు ఎందుకు? ఎముకను కోల్పోతానేమో అని భయపడును! యేసు అలాగుండలేదు. ఆయన తన పరలోక స్థానాన్ని “గట్టిగా పట్టుకొనుటకు” బదులు యేసు దానిని “విడిచిపెట్టుకొనుటకు” దానిని బట్టి ఆయన భూమి మీదకు వచ్చి మనకొరకు చనిపోవుటకు ఇష్టపడెను. ఈ మధ్యకాలంలో, ఆలోచనలోని భేదం ప్రఖ్యాతిగాంచినదిగా మారెను: యేసు “దేవునితో సమానముగా ఉండు అవకాశాన్ని *తన స్వలాభం* కొరకు పట్టుకొనుటకు ఆలోచించలేదు.” క్రీస్తు యొక్క నిస్వార్థ గుణాన్ని చదువుటను బట్టి మనం దానిని వ్యక్తిగతంగా అన్వయించుకొనవలెను. “దేవునిని, మనుష్యునిని మరిమేలైనదిగా సేవించుటకు నేను వదులుగా పట్టుకొనవలసిన దేనినైనా గట్టిగా పట్టుకొంటున్నానా?” అని ప్రశ్నించుకొనవలెను.

“కానీ” తన యొక్క పరలోక స్థానాన్ని పట్టుకొనుటకు బదులు, యేసు “మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను” (7 వచనం). “రిక్తునిగా చేసుకొను” అను వాక్యభాగము పండితుల మనస్సును వశం చేసుకొనెను. “ఆయన తన్నుతాను రిక్తునిగా చేసుకున్నాడు?” అనే ప్రశ్న తీవ్రరూపం దాల్చింది. “రిక్తుని”గా అని తర్జుమా చేయబడిన గ్రీకుపదము *kenos*. యేసుక్రీస్తు భూమి మీదకు వచ్చినప్పుడు ఆయన తన ప్రాథమిక దైవత్వాన్ని రిక్తుని (ఏమి లేకుండా) చేసుకొనెను (దాదాపు లేదా అన్నీ దైవలక్షణాలను). ఈ స్థితి అక్కడ ఏమీ లేనప్పుడు ఆయన తన్నుతాను “రిక్తునిగా చేసుకొనెను”

అని మాటలలో చదువబడుచూ భూమిపై ఆయన దేవుడు అనే వేరొకచోట బోధించే సరళమైన వాక్యభాగాన్ని వ్యతిరేఖిస్తుంది.

యోహాను దేవుడు "శరీరధారిగా వచ్చి మన మధ్య నివాసమైయున్నాడు" అని స్పష్టపరిచెను (యోహాను 1:1, 14). యేసు " 'ఇమ్మానుయేలుగా,' పిలువబడతాడని దూత యోసేపునకు చెప్పింది. దీని అర్థం 'దేవుడు మనకు తోడని' " (మత్తయి 1:23). తోమా క్రీస్తును "ప్రభువా, నా దేవా!" అని పిలిచెను (యోహాను 20:28). అవతారముల సిద్ధాంతము యేసు సంపూర్ణముగా మనుష్యుడు, అదే విధంగా సంపూర్ణముగా దేవుడు అని స్పష్టపరుస్తుంది. యేసు భూమి మీదకు వచ్చినప్పుడు, ఆయన ఏదో (మానవత్వాన్ని) తీసుకొనునంతగా (దైవత్వాన్ని) ఇచ్చివేయలేదు. పాల్ రీస్ ఈ ఉదాహరణను ఉపయోగించాడు:

> కొన్ని సంవత్సరాల క్రితం, విండ్‌సర్‌కు చెందిన డ్యూక్‌వేల్స్‌కి రాజుగాయున్నప్పుడు ఆయన ఒకరోజు బంకింగ్‌హామ్‌ను ప్యాలస్‌ను విడిచి ఆ దేశమునకు తూర్పుగానున్న బొగ్గు గనులలోకి వెళ్ళాడు, ఆయన తలపై గని కార్మీకుల టోపి పెట్టుకొని, వలయముగానున్న స్వరంగములోనికి వెళ్ళి బ్రిటిష్ పారిశ్రామికత కొరకు కష్టమైన మరియు ప్రమాదకరమైన పరిస్థితిలలో పనిచేస్తున్న వారి పరిస్థితులు చూసాడు. ఒక రాచరికపు కుటుంబములో నుండి వచ్చి లండన్ రాజ భవనములో ఉన్నట్లే ఆయన ఆ గనులలో కూడ రాజుగానేయున్నాడు. ఆయన యొక్క రాజరిక అవసరమైన లక్షణం మారకున్నప్పుడు, సమానత్వపు అనుభూతి లేకుండానే పోయింది. ఆ అనుభూతిలోనికి వెళ్ళాలని ఒప్పుకొన్నప్పుడు రాజరికపు వస్తువుల మధ్య దానిలోనికి వెళ్ళ లేకపోయెను.[10]

"యేసు ఏమిటిని రిక్తునిగా చేసుకొనెను?" అనే ప్రశ్నకు తిరిగి వెళ్ళుదాం. అంచనాలు చాలా ఎక్కువైనవి. KJV తర్జుమాదారులు చాలా స్పష్టంగా ఆలోచించినదేమనగా ఆయన పరలోకపు "కీర్తి నుండి తన్నుతాను రిక్తునిగా చేసుకొనెను" NASBలో క్రిందనున్న గమనికలో "ఆయన తన అదనపు హక్కులను ప్రక్కనబెట్టెను" అని ఉంది. J. B. Lightfoot "ఆయన తనకుతానుగా పరలోక మహిమను, మరియు దైవత్వపు ప్రత్యేధికారమును తీసివేసుకొనెను" అని వ్రాసాడు.[11] ఈ వాక్యభాగం యేసు విడిచిపెట్టిన ప్రత్యేక లక్షణాలను ప్రత్యేకపరిచి చూపించకపోయినప్పటికిని, కొద్దిపాటి ఆలోచన ద్వారా వాటిని సాధించవచ్చు. వచనము యొక్క మొదటి భాగమునకు వివరణగా 7వ వచనము యొక్క చివరి భాగాన్ని తీసుకోవడం బహుశ మంచిదనుకుంటాను: "మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను." CJB, "ఆయన తన్నుతాను రిక్తునిగా చేసుకొని, *దానితో* ఆయన దాసుని స్వరూపమును ధరించుకొనెను" (నొక్కి చెప్పింది నాది).

## సేవ చేయువాడు మరియు జాలిపడువాడు

7వ వచనములోని "దాసుడు" అనే పదము "బానిస" కొరకైన గ్రీకు పదమైన *doulos* నుండి తర్జుమా చేయబడింది. ఈ వచనములో "స్వరూపము"గా తర్జుమా చేయబడిన పదము కూడ 6వ వచనములో ఉపయోగించిన పదములాంటిదే. యేసు దేవుని లక్షణములను కలిగియున్నాడు; భూమిపై, దాసుని అన్నీ లక్షణాలను స్వీకరించాడు. యేసు వాస్తవముగా ఆయన కాలమునాటి దాసుని వర్గములో పుట్టలేదు కానీ, ఆయన తన్నుతాను దాసునిగా చేసుకొని దానిలో ఆయన పూర్తిగా దేవునిపై ఆధారపడి ఆయనకు విధేయుడైయున్నాడు.

ప్రతిఫలముగా యేసు మానవాళి అవసరాలకు బానిస – ప్రత్యేకముగా రక్షణ అనే అవసరానికి బానిసయైయున్నాడు. చాలా వాక్యభాగములు ఆయన యొక్క దాస్యత్వమును గూర్చి మాట్లాడుతున్నాయి (మత్తయి 20:28; మార్కు 10:45; లూకా 22:27); యేసు దాసునిగా ఒక అద్భుతమైన ఉదాహరణగా, యేసు శిష్యుల పాదాలను కడిగెను (యోహాను 13:5). తారతమ్యం స్పష్టంగా ఉంది: యేసు దేవునితో సమానుడిగా ఉండకుండా దాసునిగా ఉండుటకు వెళ్ళాడు (ఊహించలేనటువంటి హీన స్థానం). 2 కొరింథీయులకు 8:9లో, "… ఆయన ధనవంతుడైయుండియు, మీరు తన దారిద్ర్యమువలన ధనవంతులు కావలెనని, మీ నిమిత్తము దరిద్రుడాయెను" అని పౌలు జ్ఞాపకం చేసాడు.

క్రీస్తు యొక్క క్రిందకు దిగే ప్రయాణం, "మనుష్యుని పోలికగా పట్టుటవలన" మొదలైంది (ఫిలిప్పీయులకు 2:7బి). మొదటి శతాబ్దము ముగియుటకు ముందు, కొందరు యేసు మానవుడిగాయున్నాడని బోధించుటకు "పోలిక" అను పదమును ఉపయోగించిరి. కానీ వాస్తవంగా ఆయన మనుష్యుడు కాడు – వేరొక మాటలలో, ఆయన ఎన్నడును నిజంగా మనుష్యుడుగా యుండలేదు. "యేసు *శరీరధారి ఆయెను*" (యోహాను 1:14; నొక్కి చెప్పింది నాది) అని చెప్పినప్పుడు మరియు "యేసు క్రీస్తు *శరీరధారియై* వచ్చెనని, యే ఆత్మ ఒప్పుకొనునో అది దేవుని సంబంధమైనది; …" అని యోహాను వ్రాసినప్పుడు (1 యోహాను 4:2; నొక్కి చెప్పింది నాది) యోహాను ఆ విధమైన పొరపాటైన ఆలోచనతో పోరాడుచున్నాడు. చాలా వాక్యభాగములు యేసు యొక్క మానవత్వము భ్రమ కాదుకానీ ఉదాహరణకు, "… అన్ని విషయములలో ఆయన తన సహోదరులవంటివాడు కావలసి వచ్చెనని" హెబ్రీయులకు వ్రాసిన గ్రంథకర్త అన్నాడు (హెబ్రీయులకు 2:17). హెబ్రీయులకు 2:17లోని "వంటివాడు" అనే పదమును ఫిలిప్పీయులకు 2:7 "పోలికగా" అనే పదము యొక్క గ్రీకు మూలపదము నుండి వచ్చినది.

ఫిలిప్పీయులకు 2:7లో పౌలు ఎందుకు "పోలిక" అనే మాటను ఉపయోగించాడో మనకు స్పష్టముగా తెలియదు. కొందరు ఈ మాటకు ప్రాముఖ్యతనివ్వుట అనేది ఒక విధముగా యేసు ఇతరులవలె పూర్తిగా మనుష్యుడు. కానీ ఇంకొక విధముగా ఆయన పూర్తిగా దేవుడు గనుక వారిని "పోలియుండలేదు." ఇక్కడ ఒక సరళమైన ఉదాహరణ కలదు: 7వ వచనములో "being made" (Gk.: *ginomai*) "పుట్టి"[12] అని అర్థమివ్వగలదు. RSV "మనుష్యుని పోలికలో పుట్టి" అని ఉంది. "మనుష్యుని పోలికలో పుట్టి" అనే వాక్యభాగం బహుశ యేసు ఈ ప్రపంచములోనికి ప్రవేశించుటను సూచిస్తుంది: ఆయన మనుష్యులు జన్మించినట్టే జన్మించాడు.

7వ వచనములో నొక్కి చెప్పబడినది మనుష్యునితో యేసు యొక్క పోలిక బేధము కాదుకానీ, అది ఆయన పోలికను నొక్కి చెప్పుచున్నది. క్రీస్తు దేవదూత "పోలికలో" వచ్చియుంటే మానవాళి ఆశ్చర్యపోయేవారు. ఆయన దేవుని పోలికలో వచ్చియుంటే మానవాళి ఆయనను ఆరాధించేవారు. అయితే ఏది ఏమైనప్పటికి ఆయన తన పనిని ముగించుటకు "మనుష్యుని పోలికలో" వచ్చెను (రోమీయులకు 8:3 చూడు). యేసు మన పోలికలో చేయబడినాడు కాబట్టి ఆయన మన పట్ల జాలిపడును మరియు మనకు సహాయపడును (హెబ్రీయులకు 2:17, 18; 4:15, 16 చూడు). దానికంటే ఎక్కువగా ఆయన మన కొరకు చనిపోగలిగాడు (1 కొరింథీయులకు 15:3).

మన స్థానములో ఆయన చనిపోవుటకు ముందు ఆయన ఎందుకు శరీరధారియాయెను? ఒక రచయిత ఒక మనుష్యుని ఊబిలో నుండి రక్షించుటకు దానిని రక్షించేవాడు బురదలోనికి దిగాలనే ఉదాహరణ లేదా మునిగిపోవుచున్న ఒక మనుష్యుని కాపాడుటకు నీటిలోకి దిగిన ఒక మనుష్యుని ఉదాహరణను సూచించాడు[13] – కానీ ఏ ఉదాహరణ అయినా చాలనిది. క్రీస్తు శరీరధారియై "మనుష్యుని పోలికలో"; రావడాన్ని మనమును ఎప్పుడును పూర్తిగా అర్థం చేసుకొనలేము. కానీ బైబిల్ మనకు అదే విషయాన్ని బోధిస్తుంది. మనము దానిని విశ్వాసముతో అంగీకరించాలి.

మానవాళితో క్రీస్తుని గుర్తించుట 8వ వచనములో కూడా కొనసాగుతుంది. వాక్యము ఇలా ప్రారంభమవుచున్నది "ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనపడి." "ఆకారం" అని తర్జుమా చేయబడిన గ్రీకుపదము *schema* అనే ఈ పదము ఈ వాక్యభాగంలో "స్వరూపము" అనే దానికి ఉపయోగించిన రెండవ పదము. ఇంతకు ముందు గమనించినట్లు ఈ పదము "మార్పుచెందేటి బయటి ఆకారమునకు" సూచించబడింది. యేసు యొక్క ప్రాముఖ్యమైన స్వభావము (*morphe*) ఎన్నటికిని మారనిది. కానీ ఆయన శిశువు నుండి బాలుడికి, బాలుడు నుండి మనుష్యుడిగా పెరుగుతున్న కొలది ఆయన యొక్క ఆకారం (*schema*) మార్పుచెందింది. ఆయన మనుష్యుల మధ్య – మనుష్యుడిగా ఉండుటను బట్టి చావును దుఃఖమును కౌగిలించుకొనుటను బట్టి మనకు ఆయన యొక్క జీవితము మరియు పరిచర్య జ్ఞాపకం చేయబడింది (యెషయా 53:3 చూడు).

యేసు భూమి మీదకు వచ్చుటకు ఏది విడిచిపెట్టునో నేను ఇంకొకసారి దానిపై నా దృష్టిని యుంచాను. నా మనస్సులో ఒక ప్రపంచ ప్రఖ్యాతి క్రీడాకారుడు తన కాళ్ళ యొక్క ఉపయోగమును కోల్పోతే ఆయనకు ఏ విధంగా యుండును, ఒక చిత్రకారుడు తన కన్నులను కోల్పోవుట ఆయనకేమౌనో అనే వాటి మధ్య సమాంతర రేఖ గీయడానికి ప్రయత్నించా, మనలో ఎవరికైనా మెడ క్రింద భాగమును కదిలించకపోవడం, అనేది, మన చేతులను మరియు కాళ్ళను ఎన్నటికిని పనిచేయకుండుట మనకెట్లుండును? ఈ ప్రశ్నలను అడుగుటను బట్టి నేను గమనించినదేమనగా, యేసు పొందిన స్థానానికి ఏ దుఃఖకరమైన పోలిక చాలనిది. పరలోక మహిమలను అనుభవించుటయు, మరియు వెంటనే బలహీనమైన మరియు చెడిపోవు శరీరములో బంధింపబడుటయు అంటే ఏమిటో అర్థం చేసుకొనలేను. దేవుడు అటువంటి త్యాగము చేయ సిద్ధమైనందుకే నేను ఆయనకు కృతజ్ఞతను చెప్పగలను!

ఎందుకు నా రక్షకుడు భూమిపైకి వచ్చి
విధేయుడైపోయాడు?
ఎందుకు ఆయన అల్పస్థితిలో జన్మించాడు?
ఎందుకంటే ఆయన నన్ను ఎంతగానో ప్రేమించాడు!

ఎందుకు ఆయన దుఃఖభరితమైన మరియు బాధకరమైన ,
జాలికరమైన పాత్రలోనిది త్రాగవలెను?
ఎందుకు ఆయన సిలువపై ఎత్తబడెను?
ఎందుకంటే ఆయన నన్ను ఎంతగానో ప్రేమించెను![14]

**విధేయుడు మరియు త్యాగముచేయువాడు**

"ఆయన ఆకారమందు మనుష్యునిగా కనబడుట" అనునది క్రీస్తు యొక్క దిగువ ప్రదేశాల ప్రయాణానికి ముగింపుకాదు. ఆయన ఇంకను కల్వరి మార్గము గుండా ప్రయాణం చేయాల్సియుంది. "మరియు ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనపడి, మరణము పొందునంతగా, అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను" (ఫిలిప్పీయులకు 2:8).

యేసు చనిపోవలసిన *అవసరం* లేదు. ఇతరులు చనిపోకుండానే ఈ భూమిని విడిచిరి – హానోకు (ఆదికాండము 5:24; హెబ్రీయులకు 11:5) మరియు ఏలీయా (2 రాజులు 2:11) – మరియు యేసు కూడ అట్లే చేసియుండేవాడు (యోహాను 10:18 చూడు). ఏది ఏమైనప్పటికి మీరు నేను నిత్యజీవపు వాగ్దానమును కలిగియుండాలంటే ఆయన చనిపోవాలి (1 కొరింథీయులకు 15:3). కాబట్టి ఆయన "మరణస్థితి వరకు" తన్నుతాను తగ్గించుకొనెను, కేవలం ఒక సామాన్య మరణానికి ఆయన తనను తాను తగ్గించుకొనలేదు గాని, ఏ మనుష్యుడు ఊహించలేని తుచ్ఛమైన బాధకు తగ్గించుకొనెను. సిలువ మరణము అనేది ఫొయినోషియన్స్ మరియు పెర్షియన్స్ నుండి దత్త తీసుకొనబడి రోమీయులచే అది మరి సంపూర్ణంగా చేసిరి. ఇది యూదులను అవమానపరచు ఒక సాధనం (ద్వితీయోపదేశ కాండము 21:23; గలతీయులకు 3:13) మరియు ఇది అన్యజనులకు కృపలేని వెర్రితనము (1 కొరింథీయులకు 1:23). "ఒక నాగరికమైన రోమా సమాజములో 'సిలువ' అనేది సంభాషణలో ఉచ్చరింపకూడని పదము."[15] సిలువ అనేది "మనుష్యుని యొక్క చిట్టచివరి నీచ స్థితి,"[16] "దేవుని సింహాసనము యొక్క నిచ్చెనలోని చివరి మెట్టు."[17]

క్రీస్తును అటువంటి బాధకరమైన మరియు అవమానకరమైన మరణమును అనుభవించునట్లు చేసినదేమి? ఆయన మనలను ప్రేమించాడు గనుక ఆయన అది చేసాడని మనము ఇంతకు మునుపే సూచించాము (గలతీయులకు 2:20). ఫిలిప్పీయులకు 2:8బి ఇంకొక కారణాన్ని జతపరుస్తుంది: అది ఆయన "ఆయన చిత్తమునకు *విధేయత* చూపినవాడై" ఆయన మరణము పొందునంతగా విధేయుడాయెను. తన పరిచర్య సమయంలో యేసు "నా యిష్టమును నెరవేర్చుకొనుటకు నేను రాలేదు, నన్ను పంపినవాని చిత్తము నెరవేర్చుటకే పరలోకము నుండి దిగివచ్చితిని" అని చెప్పాడు (యోహాను 6:38). గెత్సేమనే తోటలో ఆయన ముందున్న దానిని గూర్చి పోరాడెను, కానీ ఆయన ఈ మాటలతో తన ప్రార్థన ముగించెను: "తండ్రీ ఈ గిన్నె నా యొద్ద నుండి నీ చిత్తమైతే తొలగించుము ... అయినను నా యిష్టము కాదుకానీ నీ చిత్తమే సిద్ధించునుగాక అని ప్రార్థించెను" (లూకా 22:42). చివరకు, "ఆయన సిలువపై మరణానికి విధేయత మార్గములో ప్రయాణం చేసెను" (ఫిలిప్పీయులకు 2:8; TEV). దేవునికి విధేయుడైయున్నాడు కాబట్టి మనకొరకు ఇంత గొప్ప త్యాగమును చేయగలిగాడు.

యేసు నిస్వార్థుడని, తన్నుతాను రిక్తునిగా చేసుకున్నాడని, సేవచేయువాడని, జాలిపడువాడని, తగ్గింపు కలిగినవాడని, మరియు బలిధానము చేయగలిగాడని పౌలు ఎందుకు నొక్కి చెప్పాడు? మన కొరకైన క్రీస్తు ప్రేమ మరియు మనపట్ల ఆయన చూపిన అక్కరను అభినందించుటకు అది మనకు బాగా సహకరించుటకా? ఈ సందేశం మన పై ప్రభావాన్ని చూపవచ్చు. కానీ వేదాంతమును బోధించాలని పౌలు యొక్క ఉద్దేశము

కాదు, అది జీవితములను మార్చుటకును, ఏకమనస్సు, సమాధానమును మరియు ఐక్యత కలిగియుండుటకు ఫిలిప్పీయులు దానిని తెలుసుకోవాలని పౌలు కోరుకున్నాడు. వారు క్రీస్తును పోలియుండాలి. "క్రీస్తు నడిచిన ఆ మార్గాన వారును నడవాలి."[18] ఆయన వారికి పిలుపునిచ్చెను. క్రీస్తు వైఖరిని మనమును తప్పక కౌగిలించుకోవాలని మనము తెలుసుకోవాలని పరిశుద్ధాత్మ కోరుకొనుచున్నాడు. ప్రభువు తన శిష్యులకు యిచ్చిన సవాలే సార్వత్రిక సవాలు:

> ... మీలో ఆలాగుండకూడదు, మీలో ఎవడైనను గొప్పవాడైయుండగోరిన యెడల వాడు మీకు పరిచారము చేయువాడై యుండవలెను. మీలో ఎవడైనను ప్రముఖుడైయుండగోరిన యెడల వాడు అందరికి దాసుడైయుండవలెను. మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని, పరిచారము చేయుటకును, అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము ఇచ్చుటకును వచ్చెను (మార్కు 10:43–45).

అదే విధంగా యేసు, "... ఎవడైనను నన్ను వెంబడింపగోరినయెడల, తన్ను తాను ఉపేక్షించుకొని, తన సిలువనెత్తికొని నన్ను వెంబడింపవలెను" (మత్తయి 16:24) అని చెప్పాడు. కానీ దురదృష్టవశాత్తు మనలో చాలామందికి సిలువ లేకుండానే కిరీటము కావాలి – లేదా ఒక రచయిత చెప్పినట్లు, మనకు రక్తస్రావం లేకుండానే ఆశీర్వాదం కావాలి.[19] మన ఆలోచనలను బయటికి పంపుటకు నేర్చుకొనుట అనేది ఎంత కష్టమైనది!

నాకు తెలిసిన ఒక గొప్ప సవాలుతో కూడిన పాట ఈ విధంగా పిలువబడింది. "None of Self and All of Thee" ("స్వార్థం మాత్రం కాక, తక్కినవన్ని నీవే"). ఈ పాట ఈ విధంగా ప్రారంభమగుచున్నది,

> ఎంత దుఃఖ మరియు బాధతో కూడిన
> ఎప్పుడును రాని సమయమని,
> నేను గర్వముగా క్రీస్తుతో అందును,
> "స్వార్థం మాత్రం కాక, తక్కినవన్ని నీవే."

రెండవ లైను "కొంత స్వార్థం, కొంత నీవు" అని ఉంది, మూడవ లైనులో "కొంత స్వార్థం, ఎక్కువ నీవు" చివరిగా, చివరి మాటలు ఈ విధంగా చెప్పుచున్నవి.

> ఉన్నతమైన పరలోకాలకంటే ఉన్నతమైనది,
> లోతైన సముద్రాలకంటే లోతైనది,
> ప్రభువా, నీ ప్రేమ చివరికి,
> "స్వార్థం మాత్రం కాక, తక్కినవన్ని నీవే.."[20]

ఈ పాటపాడుట మన హృదయాలను పరీక్షించుకొనుటకు మనలను ప్రోత్సాహించాలి. నిస్వార్థపు మార్గములో మనమెక్కడున్నాము? క్రీస్తు యొక్క మనస్సును నా మనస్సుగా చేసుకొనుటకు నాకు దేవుని సహాయం కావాలి. బహుశ మీకు కూడ.

## ప్రతిఫలము పొందు క్రీస్తు మనస్సు (2:9-11)

**హెచ్చింపు**

మనము బయలుపరచబడిన క్రీస్తు మనస్సు నుండి ప్రతిఫలమిచ్చు క్రీస్తు మనస్సు వైపుకు మళ్ళుదాము. 9వ వచనము ఈ విధంగా ప్రారంభమగుచున్నది. "అందుచేత యేసు తన్నుతాను తగ్గించుకొన్నాడు కాబట్టి పరలోకమందున్న వారిలో గాని, భూమి మీద ఉన్న వారిలో గాని, భూమి క్రింద ఉన్ననవారిలో గాని, ప్రతివాని మోకాళ్ళును యేసు నామమున వంగునట్లును ... దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి ..." యేసు తనకుతాను హెచ్చించుకొనలేదు. ఒక బానిస ఇతరులచేతనే హెచ్చించబడాలి. "అధికముగా హెచ్చించు" అనుపదము ఉపసర్గమైన "మీదికి" లేదా "పైకి" (*huper*), "హెచ్చింపు"కైన పదమైన (*hupsoo*)తో కలిసి ఏర్పడిన మిశ్రమ గ్రీకుపదము (*huperupsosen, huperusoo*) నుండి తర్జుమా చేయబడింది. *Huper*కి సరిసమానమైన లాటిన్ పదము "ఘనమైన" *hyper* (super) అని దేవుడు క్రీస్తును "అధికముగా హెచ్చించెను."[21] ఆయన పరలోకమును వదిలి భూమి మీదకు రావడానికి ముందు ఆయన అనుభవించిన ఉన్నతమైన స్థితికి తిరిగి స్థాపించబడెను. తన యొక్క దీనస్థితి అంచెలంచలుగా వచ్చెను – కానీ ఆయన ఒకే ఒక గొప్ప చర్యతో హెచ్చించబడెను. యేసు యొక్క హెచ్చింపు ఆయన యొక్క పునరుత్థానము, ఆయన ఆరోహణము మరియు ఆయన మహిమపరచబడుటయును కలిగియుంది. కానీ ఈ పాఠంలో దృష్టి కేవలం ఆయన దేవుని యొక్క కుడిపార్శ్వమునకు మహిమపరచుట పైన మాత్రమే కేంద్రీకరించబడింది (మార్కు 16:19బి).

పరలోకంలో, దేవుడు ఆయనకు "ప్రతి నామమునకును పై నామమును అనుగ్రహించెను" (9బి వచనం). వచన భాగంలో "పై" అనే దానికైన ఉపసర్గము నుండి "highly" అనే (*huper*) తర్జుమా చేయబడింది. ఆయనకివ్వబడిన పేరేమిటి అనేది మనకు ఖచ్చితముగా తెలియదు. కొందరు అది ప్రస్తుతానికి దేవునికి తెలిసిన పేరు మాత్రమే అని అభిప్రాయపడ్డారు. ఇది సాధ్యమైనదే, కానీ పౌలు చాలా స్పష్టంగా తన పత్రిక చదువు వారి హృదయములో క్రీస్తును హెచ్చించాలని కోరుకున్నాడు కాబట్టి అటువంటి ముగింపు అపొస్తలుని యొక్క ఉద్దేశమునకు ప్రతికూలమైనది. తరువాత వచనము "యేసు యొక్క నామము" (10 వచనం) అనే పౌలు యొక్క అర్థమని మనము నమ్మునట్లుగా నడిపించెను. చాలామంది రచయితలు "పేరు" అనగా "హోదా" అనే ఉద్దేశముతో ఉపయోగించారని అనుకున్నారు మరియు "ప్రభువు" అనేది పేరు అనే ఆలోచనకు ప్రాధాన్యతను యిచ్చిరి (11 వచనం).[22] ఇతర వచనములలోని పూర్తి పేరైన "ప్రభువైన యేసుక్రీస్తు"కు ఎక్కువ అనుకూలంగా యుండిరి. గ్రీకులో యేసుక్రీస్తుకు మరియు ప్రభువు అనుపదానికి మధ్యయుండిన "అనే" క్రియాపదము లేదు. అసలైన తర్జుమా చాలా సాధారణంగా "ప్రభువైన యేసుక్రీస్తు" అని కలిగియుంది; పేరు ఏమిటని కనుగొనుట మనకు అవసరమైన పనికాదు కానీ కేవలం మనం తెలుసుకోవలసినదేమంటే అది అన్నింటికంటే "పై నామముగా" గ్రహించాలి (9 వచనం). భూమిపై ఆయన తక్కువ చేయబడినాడు; కానీ పరలోకంలో ఆయన హెచ్చించబడ్డాడు. భూమిపై ఆయన చాలామంది సేవకులలో అథముడు, పరలోకంలో ఆయన అన్నీ నామాలకంటే పైగా తన నామాన్ని కలిగియున్నాడు.

దేవుడు యేసును హెచ్చించాడు కాబట్టి సమస్త సృష్టి ఆయనను గుర్తించాలి, ఆరాధించాలి:

"భూమిమీద ఉన్న వారిలో గాని, భూమి క్రింద ఉన్న వారిలో గాని, ప్రతివాని మోకాలును యేసునామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను" (10, 11ఎ వచనాలు). యేసు ముందు మోకాలు వంగుట అనేది ఆయనను ఆరాధించుట (ఎఫెసీయులకు 3:14 చూడు). యేసును ఒప్పుకోవడం అంటే ఆయనను బహిరంగంగా, మరియు నిష్కపటముగా ఆయనను అందరికి పరిపాలకుడని ఒప్పుకొనుట. "భూమి క్రింద" అనే భావన బహుశ "చనిపోయిన వారు" అయివుండవచ్చు (రోమీయులకు 14:9 చూడు). మూడు విధాలుగా చెప్పబడునది అనగా పరలోకంలోను, భూమిపై, భూమిక్రింద అనునది యేసు యొక్క అధికారత్వం "జగత్సంబంధియై, అంతటా వ్యాపించియున్నదని తెలుపుట."[23] కాబట్టి ప్రతిఒక్కరు ప్రతిచోట ఆయనను ఒప్పుకోవాలని చెప్పే ఒక ఆశ్చర్యమైన మార్గము. నేడు అనేకులు అట్లు చేయుటకు తిరస్కరించిరి, కానీ "ఇష్టపూర్వకముగాకానీ కాకపోయునప్పటికిని తుదకు అందరు ఆయనను ప్రభువుగా అంగీకరించుదురు."[24]

వాక్యభాగము చివరకు "దేవుని మహిమార్థమై" (11బి వచనం) అని ముగిస్తుంది. "అంతిమ లక్ష్యము ఎప్పుడునూ దేవుని మహిమయే."[25] ఇది దేవుని యొక్క మహిమ ఎందుకనగా యేసు మహిమపరచబడునప్పుడు దేవుడు కూడ మహిమపరచబడును. ఎందుకనగా ఆయన దైవిక మాదిరిని బట్టి యేసు దేవుని యొక్క నిజమైన స్వభావం తీసుకొనుట కాదుకానీ ఇచ్చుటయే అని చూసాడు.

**ప్రోత్సాహము**

9వ వచనము నుండి 11వ వచనము వరకు గల వచనాల నుండి ఫిలిప్పీయులు నేర్చుకొనుటకు గల పాఠము లేదా పాఠాలు ఏమిటి? యేసు ప్రభువుని వారు అనుసరించుటకు గొప్ప కారణమైయుండెననేది వాస్తవం. ఈ వచనాలలో ఇంకొక ప్రేరకము కూడ ఇమిడియుందని నేను నమ్ముచున్నాను. "యేసు తన్నుతాను తగ్గించుకొనిన తరువాత హెచ్చించబడియున్నాడు. కాబట్టి ఒకవేళ మీరు విధేయులై ఆయన వలె ఇతరులకు ముందు ప్రాధాన్యతను ఇస్తే అంతములో మీరును హెచ్చించబడెదరు!" Fred Craddock అనువాడు సంక్షిప్తమైన సంగ్రహమును ఇచ్చెను. "చివరిది ఇప్పుడు మొదటిది తరువాత!"[26] కొందరు లోతైన ప్రేరణ యొక్క స్థితిని నిందిస్తూ వ్యతిరేకించిరి. ఏదిఏమైనప్పటికి ప్రతిఫలమును గూర్చిన అంశము లేఖనములలో కనిపిస్తుంది (మత్తయి 25:21 చూడు), హెచ్చింపు అనేది తగ్గింపును అనుసరించి వాని వెంటనే యుండిందనే వాగ్దానముతో తరచూ వాక్యభాగములలో (మత్తయి 23:12; లూకా 14:11; 18:14; 1 పేతురు 5:6) కనిపిస్తుంది.

మనం జీవితం గుండా సాగుచున్నప్పుడు, సమస్యలను ఎదుర్కొంటూ నిర్ణయాలు చేస్తుండగా, మనము ఎప్పుడు "E అనే అంశాన్ని" ఆలోచించాలి. "E" అనగా eternity, *నిత్యత్వం* అనే అంశం. ఈ జీవితము కొద్దికాలం, అస్థిరమైనది (యోబు 14:1; యాకోబు 4:14). జీవితంలో కావలసిన వాటిని ఎంచుకొనే విషయంలో జరుగుచున్న పోరాటములో, "*నిత్యత్వము* యొక్క పర్యవసనాలు ఏమిటని మనకు మనం ప్రశ్నించుకోవాలి?"

క్రీస్తుకు కలిగిన మనస్సు మీరు నేను కలిగియుండుటకు ఎందుకు మనవంతు కృషి మనం

చేయాలి. క్రీస్తు శరీరములో ఏకమనస్సును మరియు సమాధానమును పెంపొందించుటకు, క్రైస్తవులుగా యుండుటకు మనము కూడ ప్రభువునకు విధేయులై ఉండుటకు అలా చేయాలి. అదే సమయంలో, మనలను మనము తగ్గించుకొంటే ఏదో ఒకరోజు మనము కూడ – హెచ్చించబడెదము అని తెలుసుకోవడం అద్భుతమైన విషయం.

**ముగింపు**

ఫిలిప్పీయులకు 2:5–11 వచనాలను మనం అనుసరిస్తే అవి మనం జీవితం పై శక్తివంతమైన ప్రభావాన్ని కలిగియుండును. కొందరు ఈ అద్భుతమైన వచనాలు శక్తివంతమైన సూర్యకిరణాలతో పోల్చారు.[27] సూర్యుడు మన జీవితాలను దీవించగలడు లేదా మనము ఒక చీకటి గల గదిలో దాగుకొనవచ్చును. కానీ సూర్యుడు ఇంకను అక్కడేయుంటాడు. కానీ మనం చీకటి, చల్లదనాన్ని మాత్రమే తెలుసుకొందుము. ఫిలిప్పీయులకు 2:5–11లోని అద్భుతమైన వాస్తవములను మీరు నిర్లక్ష్యపరచరని, వాటిని పట్టుకొనియుందురని ప్రార్థిస్తున్నా. అవి మీ జీవితాన్ని మార్చగలవు.

**గమనిక**

ఈ వాక్యాన్ని మీరు వివరించునప్పుడు మీరు క్రీస్తును అంగీకరించడానికి వినేవారికి ఒక ఆహ్వానాన్ని అందించాలి. మీరు ఈ విధంగా చెప్పవచ్చు; “భూమిమీద ఉన్న వారిలో గాని, భూమి క్రింద ఉన్న వారిలో గాని, ‘ప్రతివాని మోకాలును’ యేసు నామమున వంగునట్లును, ‘ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతి నామమునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను’ (ఫిలిప్పీయులకు 2:10, 11). ఆయన నామములో మీరు బాప్తిస్మము పొందుట ద్వారా మీరు ఆయన అధికారానికి లోబడ్డారా (అపొస్తలుల కార్యములు 2:38)? ఎవరైతే ఆయన్ని ఈ జీవితంలో ఒప్పుకొనరో రానున్న కాలంలో ఆయనను ఒప్పుకొందురు. కానీ అప్పటికే ఆలస్యమైనది గనుక ప్రయోజనము లేనిది. మీరు ఈ పాఠాన్ని జాగ్రత్తగా ఆలోచించియుంటే, పరలోకాన్ని విడిచిపెట్టి ఈ లోకానికి వచ్చి మీ కొరకు చనిపోయిన యేసునకు మీరు తప్పక మీ జీవితాన్ని అప్పగించుకొందురు. మీరు యిప్పుడు ఆయనను సంతోషముతో అంగీకరించవచ్చు – లేదా తరువాత నిరాశతో అంగీకరించవచ్చు. చాయిస్ మీదే!”

ఎవరైతే యేసును ప్రభువుగా అంగీకరించి బాప్తిస్మము పొంది వారు చేసిన ఒప్పుకోలుతో కూడిన జీవితాన్ని జీవించకయుందురో వారిని కూడ మీరు చేర్చవచ్చు. తిరిగి పునరుద్ధరించుటకు వారిని అర్ధించండి (గలతీయులకు 6:1; అపొస్తలుల కార్యములు 8:22; 1 యోహాను 1:9).

---

సూచనలు

[1]William F. Arndt and F. Wilbur Gingrich, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature* (Chicago: University of Chicago Press, 1957), 874. [2]Fred

B. Craddock, *Philippians,* Interpretation series (Atlanta: John Knox Press, 1985), 38. [3]Gerald F. Hawthorne, *Word Biblical Commentary*, vol. 43, *Philippians,* ed. David A. Hubbard and Glenn W. Barker (Waco, Tex.: Word Books, 1983), 76, 79. [4]A. B. Bruce, *The Humiliation of Christ* (Edinburgh: T. & T. Clark, 1900), 11. [5]ఈ పాఠానికి మూలమేదనగా William Hendriksen, *New Testament Commentary: Exposition of Philippians* (Grand Rapids, Mich.: Baker Book House, 1962), 104. [6]Richard B. Gaffin, Jr., notes on Philippians, *The NIV Study Bible,* ed. Kenneth Barker (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1985), 1805. [7]*The Analytical Greek Lexicon* (London: Samuel Bagster & Sons, Ltd., 1971), 52. [8]Ibid. [9]J. B. Lightfoot, *The Epistle of St. Paul III: The First Roman Captivity I: Epistle to the Philippians* (London: MacMillan and Co., 1913), 134-35. [10]Paul Rees, *The Epistle to the Colossians, Philippians and Philemon* (Grand Rapids, Mich.: Baker Book House, 1964), 44.

[11]Lightfoot, 45. [12]Arndt and Gingrich, 157. [13]Manford George Gutzke, *Plain Talk on Philippians* (Grand Rapids, Mich.: Lamplighter Books, Zondervan Publishing House, 1973), 89. [14]J. G. Dailey, "Why Did My Savior Come to Earth?" *Songs of Faith and Praise,* comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994). [15]F. F. Bruce*, Philippians,* Good News Commentaries series (San Francisco, Calif.: Harper & Row Publishers, 1983), 47. [16]Hawthorne, 90. [17]Archibald Thomas Robertson, *Word Pictures in the New Testament,* vol. 4, *The Epistles of Paul* (Nashville: Broadman Press, 1931), 445. [18]I-Jin Loh and Eugene A. Nida, *A Translator's Handbook on Paul's Letter to the Philippians* (New York: United Bible Societies, 1977), 55. [19]J. H. Jowett, quoted in Warren W. Wiersbe, *The Bible Exposition Commentary,* vol. 2 (Wheaton, Ill.: Victor Books, 1989), 75. [20]Theodore Monod, "None of Self and All of Thee," *Songs of Faith and Praise,* comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994).

[21]I sometimes add here, "Jesus graduated from the College of Humiliation *summa cum laude,* 'with highest honors.' " [22]F. F. Bruce, 48, 50; Robertson, 446; Loh and Nida, 63. These writers and others make persuasive arguments for the title "Lord." [23]Loh and Nida, 62. [24]Gaffin, 1805. [25]Hendriksen, 118. [26]Craddock, 42. [27]Gutzke, 96.